# కప్పస్తంభం




చింతకింది శ్రీనివాసరావు కథలు

Kappasthambham
*(a collection of short stories)*
*by* Chintakindi Srinivasa Rao

Copy rights © Writer

*First Edition:*
2018

*Cover drawing:*
Seela Veerraju

*Cover & Book Design:*
Brahmam Bhavana Grafix,
Hyderabad @98482 54745

*Printed at:*
Sri Sri Printers, Vijayawada

*For Copies:*
All Leading Book Stores
&
Srinija Prachuranalu
6-60/1, Ravindra Nagar,
Old Dairy farm,
Visakhapatnam - 530040
Andhrapradesh
88971 47067
chsr005@gmail.com

*e-book:*
www.kinige.com

₹ 120/-

# వరసబెట్టి...


| | | |
|---|---|---|
| 1. | బుక్కావీధి | 13 |
| 2. | లండనోడు | 23 |
| 3. | పాపం పాకావిలాస్ | 38 |
| 4. | మా నరస కనిపించిందా..! | 45 |
| 5. | కప్పస్తంభం | 55 |
| 6. | రికాడ్డేన్స్ | 76 |
| 7. | మాట్లు | 84 |
| 8. | సన్నటి మిణుగురు | 96 |
| 9. | ఖండవస్త్ర | 104 |
| 10. | సవారీజడుపు | 118 |

# 1

# బుక్కావీధి

ఆ వీధిలో నడవటం నాకు చాలా ఇష్టం. చిన్నప్పుడయితే వీలు దొరికినప్పుడల్లా అటువేపే వెళ్లేవాణ్ని. అది భలే గమ్మత్తయిన వీధి. పంచరంగుల చిలకలా ఉండేది. ఏదో చెప్పలేని సువాసన ఆ దారిలో నన్ను తాకుతుండేది. అంతకుమించిన గొప్ప పలకరింపేదో ఒకానొక ఇంటి గుమ్మంలో నా కోసం ఎప్పుడూ ఎదురుచూస్తుండేది.

అక్కడి ఇళ్ల గడపలన్నీ కళకళలాడుతూ ఉండేవి. వాటి మీద లక్కకుంకుమ భరిణెలు దర్శనమిచ్చేవి. వాటి పక్కనే చేతికి చుట్టుకునే ఎర్రని తోరాలు, మెడలో కట్టుకునే కాశీతాళ్లూ, ఆనందాలవేళ జల్లుకునే బుక్కారంగు, ముగ్గుపిండి, పసుపుగుండ, కర్రబిరడాల లత్తుక సీసాలు, రకరకాల పూసలదండలు అమ్మకానికి పెట్టుకుని ఆడంగులు కూర్చునేవారు. వాళ్లందరి వేషధారణా ప్రత్యేకమే. వారి నుదుటిమీద కల్యాణం బొట్లు.. నెత్తిమీద నాగరాలు.. సిగలో మందారాలు.. పాపిట సింధూరాలు.. నాసికలకు నలుసంత నత్తులు.. కర్ణాలకు వంకీల కమ్మలు.. జబ్బలకు భుజంబందులు.. ముంజేతికి కడియాలు.. చేతులనిండా మట్టిగాజులు.. కాళ్లకు వెండి అందెలు.. ఒంటినిండా చుక్కల చీరలు.. నోళ్లలో ఉప్పుచెక్కా

ఏలకపండు తాంబూలాలు ఉండేవి. వాళ్లంతా అందరి ఆడవాళ్లల్లా కాకుండా అదేదో ఆకర్షణతో విప్పారేవారు. నవ్వుల పువ్వులు పూయిస్తూ సంతోషంగా కనిపించేవారు.

ఆ వీధిలోనుంచి నేను వెళ్లానని తెలిసినప్పుడల్లా ఎందుకనో మా అమ్మ చిర్రుబుర్రులాడేది. చీకాకుపడేది. "బడికి మరో దారిలేనట్టు, అట్నుంచే అస్తమానూ ఎందుకట వెళ్లడం" అంటూ విసుక్కునేది. మా నాయనమ్మయితే పేద్ధ నోరుపెట్టుకుని "అది పలకరించిందా..? రోజూ పలకరిస్తోందా..? ఆ బిచ్చెపుముండతో మాట్లాడుతున్నావా..?'' మహాంకాళిలా విరగబడిపోయేది. మా నాన్న మాత్రం ఇదంతా చూసి ఒకోరోజు చిన్నగా నవ్వేవారు. మరో రోజు రుసరుసలాడేవారు.

ఎవరెంతగా ఏం చెప్పినా ఆ బుక్కావీధిని వదిలిపెట్టడానికి నాకయితే అస్సలు మనసొప్పేది కాదు. నిజానికి నేను చదివే ఆచారిమాస్టారి అరటిచెట్లబడికి మా దండిసురవరం ఊరినిండా బోలెడు దారులుండేవి. పీర్లపంజామీదనుంచి వెళ్లొచ్చు. చిన్నబజారుమీంచి పోవొచ్చు. అన్నదానపువారి వీధి మొగదల సందులోకి తిరిగితే వచ్చే తెలకలికొంపల వారగా నడిచీ చేరవచ్చు. ఎన్ని దారులున్నా నేను మటుకు బుక్కావీధినే పట్టుకుని వెళ్లాడేవాణ్ని.

మీకు ముందే చెప్పాను కాదూ. ఆ వీధిలో నా మనస్సంతా నిండిపోయే ఒకరి గొంతు ప్రతీరోజూ తారసపడేది. వీధి మధ్యలో ఉండే ఎత్తు అరుగుల ఇల్లు నాకెంతగానో ఇష్టమైన ఇల్లు. ముదురునీలం రంగు గచ్చులతో ఉండేది. దాని చీడీ చివర్లలో రెండు బెత్తెళ్ల వెడల్పున జేగురు రంగు నగిషీలుండేవి. ఏ తాపీమేస్త్రి ఎంత తాపీగా పనితనం చూపించాడో. ఎక్కడా వంకాటొంకా లేకుండా ఉండేవి. ఏళ్లు గడిచినా నిగారింపేగానీ వాటికి మాసిపోవడమే తెలీదాయె. చీడీ అంచున బలమైన మనుషులు రెండు చేతులూ చాచి చుట్టినా పట్టుకోలేనంత పెద్ద పెద్ద నల్లరాయి స్తంభాలుండేవి. వాటి మొదట్లో శ్వేతవర్ణపు పట్టీలు చుట్టుతిరుగుడుగా అగుపించేవి. కెంపురంగు చుక్కలు దానిమ్మగింజల్లా వాటిమీద మిలమిలలాడుతుండేవి.

3

# పాపం పాకావిలాస్

కేరళా పాల్ఘాట్ నించి పారొచ్చేరు. తమిళ కంచినించి కదిలొచ్చేరు. కన్నడ బళ్లారినించి దౌడాయింపుతో వచ్చేరు. వచ్చి వచ్చి చోడవరంలో పడ్డారు. అంతా అయ్యర్ల మేళమే. ఊరి బస్టాండ్‌లో సోమయ్యరు పాల్ఘాట్ కాఫీభవన్ తెరుచుకుంది. చినబజార్‌లో తంబీ హొటల్ మెరిసింది. కొత్తూరులో గణపతీవిలాస్ గలగలమంది. లక్షిందేవిపేట సిగన శివాకేఫ్ కుదురుకుంది. పోలీస్ ఠాణా ఎదురుగా మణికంతా లంచ్‌హొమ్ రెడీ అయ్యింది.

పచ్చగా దోసపళ్లలా ఉండీవారు వచ్చిన అయ్యర్లు. విభూది పిండికట్లు ఒళ్లంతా పెట్టి, పాలతెలుపు పంచెలుకట్టి, భుజంమీద పట్టువాణీలుపెట్టి, రుద్రాక్షపూసలదండలు మెళ్లో చుట్టి, అప్పుడే కైలాసంనించి దిగొచ్చిన శంభోశంకరుని ప్రతినిధుల్లా ఉండీవారు. స్ఫటికాల్లాంటి వాళ్లరూపాలు చూసే మేం సగం పడిపోయేం. ఆనక వాళ్ల మాట తీరు మమ్మల్ని మరో సగం వొంచీసింది. వాళ్ల మర్యాద మన్నన పూర్తిగా దిగలాగీసింది. వాళ్లు మాట్లాడే వగిలిన తెలుగు మమ్మల్ని ముచ్చటపరిచీసింది.

అయితే వాళ్లొచ్చీదాకా మావూరి జనానికి అల్పాహారం గురించి స్వల్పంగానయినా తెలీదని కాదు. మేం మరీ అంత దారుణంగా బతుకుతున్నావనీ కాదు. పెద్దబజార్లో పద్మనాభుని బుల్లబ్బాయి కాఫీహొటల్ మాకు తెలియందా. పీర్లపంజా దగ్గర్లోని కురందాసు పాపారావు పాకావిలాసు, ఎడ్లవీధిలో సింహాచలంనాయుడు తాటాకు హొటేలు తెలీకనా. తాలూకాఫీస్ పక్కనుండే అమ్మాజమ్మ టీ దుకాణం, ఫకీర్‌సాహెబ్‌పేట దార్లో ఉండే ఇప్పిలి మోహనరావు టీకొట్టు, పూర్ణా సినీమాహాలు దరినున్న అగ్గాల సన్నాసి గొడుగుబండి మా బుర్రలో లేకనా. ఇవన్నీ బాగానే తెలుసును. వీటన్నిట్లోనూ మేం తిన్నవాళ్లమే. కాకపోతే అయ్యర్లొచ్చేక మటికి మా తిండి మొత్తం తిరగబడిపోయింది.

అప్పటివరకూ పాపారావు పాకావిలాస్‌లో ముగ్గురు చేరేరంటే నాలుగోవాడు నిలబడే తినాలి. పదేళ్ల కిందట నేయించిన తాటాకుల పైకప్పునుంచి నల్లటి నుసి గోధుమరంగు ఇడ్డెన్ల మీద పడుతున్నా భరించాలి. పోనీ అని సింహాచలం టీ దుకాణానికి వెళ్లేవనుకోండి. అక్కడ గోలెంలోని కుడితినీళ్లలాటి తెల్లజలాల్లో అందరు తిన్న సిలవరి ప్లేట్లనీ ముంచితేల్చీడవే. అన్నీ ఎంగిలిమంగలాలే. సర్వమంగళ మాంగల్యవే. అమ్మాజమ్మ టీ చిక్కం కుట్టించింది ఎప్పుడో ఎవడికీ తెలీదు. అది పీలికలా అయిపోయి మా చిన్నప్పటినించీ డికాషను ఒడకడుతూనే ఉండీది. సన్నాసి కొట్టూ తక్కువకాదు. అంచులన్నీ చుట్టుకుపోయిన లొత్తల పేట్లుండీవి. మోహనరావు హొటేల్లో కూర్చునీ కుర్చీలకి మూడు కాళ్లు పొడవు. ఒక కాలు కురచ. పద్మనాభునివారు ఉప్పుపిండి తప్పనిచ్చి మరోటి వడ్డిస్తే ఒట్టు. రుచుల సంగతి చెప్పుకుందావంటే అవీ నేలబారే. ఎక్కడికెళ్లినా ప్లేట్లో ఇడ్లీ పడీడం. వాటి మీద వేపిన శెనగపప్పు టుర్రు చెట్నీ పోసీడం. ఆటు మీదట పసుపుపచ్చ బొంబాయి చెట్నీ ఒలిపీడం. పోనీ అని చెమ్చాతో తిందామని నోరుతెరిచి అడిగితే, “చెయ్యిలేదేటి.” అనీది సమాధానం. అన్ని పచ్చళ్లూ మీద పడిపోయిన ఇడ్లీలు ఎలా ఉండీవంటే గంధాలు మెత్తిన సింహాద్రప్పన్న నిత్యరూపంలా ఉండీవి. ఏడాదికోమారయినా అప్పన్నబాబు నిజరూపాన్ని సింహాచలంలో చూడొచ్చు. మా ప్లేట్లో

5

# కప్పస్తంభం

“నువ్వు అన్నపానాలు మానెస్తే మటుకు పోయిన కప్పస్తంభం వచ్చేసి నీ నట్టింటో నిలబడిపోతుందేంట్రా. పాపాలు పెరిగిపోయాక గర్భగుళ్లో దేవుడే ఉండలేని స్థితి. కప్పస్తంభం ఎటో పోక ఏమవుతుంది.” నిర్వేదం, పేగుబంధం కలగలిసి నిస్త్రాణగా పలికింది సుభద్రమ్మ.

ఎనభైయ్యేళ్ల ఆ మాతృమూర్తి వేదన చెప్పనలవికాకుండా ఉంది. పెద్ద కొడుకు శఠగోపాచారిని కొన్నాళ్లుగా ఇలా రకరకాలుగా ఆమె అనునయిస్తూనే ఉంది. అయినా ఆ బాబు అన్నం ముద్ద నోటికెత్తితే ఒట్టు.

“ఇంట్లో మగాడు పస్తుపడుంటే ఏ భార్యకయినా ఏం హెచ్చరికగా ఉంటుంది. ఏ ఇల్లాలు మాత్రం మరెలా తుళ్లుతూ తిరుగుతుంది.” ఈసారి ఈ మాటల్ని సుభద్రమ్మ లోలోనే అనుకుంది కోడల్ని తల్చుకుని కుమిలిపోతూ.

“అత్తమ్మా! ఇదంతా మా ప్రారబ్ధకర్మం. నమ్ముకున్న అప్పన్నే అన్యాయం చేస్సేడు. ఇకను దిక్కెవరు. మా కొంప కొల్లేరయినట్టే. తెలిసీ తెలియక ఎవరికి ఏ అన్యాయం చేశామో. ఏమో.” కళ్లొత్తుకుంది

శఠగోపాచారి భార్య మాధవమ్మ.

అత్తాకోడళ్ల మాటల్ని వింటున్నారే గానీ ఆచారిగారు ఏమీ మాట్లాడలేకపోతున్నారు. ఒకటే ఏడుపు. దినాల తరబడి తన్నుకొస్తున్న కన్నీటితో ఆయన నేత్రాలు చింతనిప్పుల్లా అయిపోయాయి. తిండీ తిప్పలూ లేక శరీరం వాడిపోయింది. జీవితంలో ఓడిపోయినట్టయింది. ఇల్లుపిల్లాద్రీ జబ్బు పడినట్టయిపోయారు.

ఆ మాటకొస్తే, ఒక్క శఠగోపులవారి నివాసమే కాదు. అడవివరంలోని వైష్ణవుల వీధివీధంతా కొన్నాళ్లుగా కళతప్పిపోయి ఉంది. ఆచార్యుల కుటుంబాలన్నీ ఖేదంతో అలమటిస్తున్నాయి. ఊరంతా పెడుతున్న శోకాలకయితే లెక్కాపద్దూలేదు.

అప్పటికి సరిగ్గా వారం రోజులయింది. సింహాచలం కొండమీది శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలోని కప్పస్తంభం మాయమైపోయి. రాష్ట్రమంతా అట్టుడికిపోతోంది.

ఎవరైనా పట్టుకుపోవడానికి కప్పస్తంభమేమీ పచ్చలపతకం కాదు. ఆకుసంపెంగ దండ కాదు. స్వామికి అలదిన గంధం కాదు. ప్రసాదం పొట్లాం అంతకన్నా కాదు. అదో పెద్ద స్తంభం. ఏకశిల. అప్పుడెప్పుడో పురాణకాలంలో పురూరవుడు నిర్మించాడని చెప్పే సింహాచలేశుని అంతరాలయంలో ఉందది. టన్నుల కొద్దీ బరువుండే తాడి ప్రమాణమంత నల్లరాయి. ఏనుగులూ తరలించలేనంత బరువైంది. మోసుకుపోవడం సరే. దాన్నెవరూ  కనీసం కదిలించలేరు కూడాను. అది కోర్కెలు తీర్చే కల్పవల్లి. అప్పన్నబాబుతో సరిసమానంగా పూజలందుకుంటుంది. సింహగిరిపై కొలువున్న  స్వామిని దర్శించిన భక్తజనం గర్భాలయం పక్కగాఉండే ఆ స్తంభాన్ని కావలించుకుంటే చాలు. మనసు తెలుపుకుంటే చాలు. ఏదంటే అది జరిగిపోతుంది. ఇది చాలా బలమైన నమ్మకం. జనబాహుళ్యంలో విస్తరించిన విశ్వాసం. అలాంటి మహిమాన్వితమైన శిల ఉన్నట్టుండి కోవెల్లోంచి అదృశ్యమైపోయింది. అందుకే అదో పెద్ద వార్తయి కూచుంది.

# 7

# మాట్లు

"ఇత్తడి బిందిలికీ రాగి బిందిలికీ సిలవరి బిందిలికీ మాట్లేస్తాం. మాట్లు.." ఈ మాటలు పొలికేకల్లా ఊళ్లో వినబడితే చాలు. మాట్లు వేసే మనుషులు దిగిపోయినట్టు. దిగిపోయిన వాళ్లు కనీసం నెలరోజులపాటయినా ఊళ్లోనే ఉంటున్నట్టు. మావూరి తపేళాలన్నింటికీ కన్నాలు కప్పినట్టు. టిక్కూ టిక్కూ మనిపిస్తూ పగలంతా మా చెవుల తుప్పులు ఊడగొట్టినట్టు.

మాట్లు వేసే జనం నాకు తెలిసి అయిదారేళ్లుగా ఊళ్లోకి వస్తున్నవారే. వీళ్లలో కొందరు మాకు ముఖపరిచయం కూడాను. అయితే ఎక్కడినుంచి వస్తారో మటికి తెలీదు. నక్కలోళ్లలాగా పూసలోళ్లలాగా పెళ్లాం పిల్లల్తోరారు. మగాళ్ల బృందమే వస్తుంది. వంటసామాన్లు గట్రా తెచ్చుకుని వస్తుంది. వచ్చిందే తడవుగా పెద్దపోస్టాఫీసు పక్కనుండే సంతబయల్లో ఓ మూలనుండే కమ్మల పాకన కుదురుకుంటుంది. మాంసం దుకాణాలకీ కాయగూరల దుకాణాలకీ మయాన తిష్టవేస్తుంది. వీళ్లు పాతికమంది వరకూ ఉంటారు. చాలామంది చక్కని తెలుగే మాట్లాడతారు. కొందరు మాత్రం హిందీ ఓడుతూవుంటారు.

రాగానే వాళ్లు చేసే మొదటి పని గాడీ తవ్వకం. ఆ తర్వాత గాలి తిత్తి బయటకి తీసేవారు. చిన్నపాటి ఇనుపకమ్మీలు భూమిలో పాతేవారు. కళాయి ముక్కలు సిద్ధపరిచేవారు. మాట్లు వేసే సామాన్లు గీమాన్లు అన్నీ బయటపెట్టేవారు. అప్పుడిక తిత్తినొక్కుతూ కొలిమిరాజేసేవారు.

బృందసభ్యుల్లో కొందరు భుజాన బాణాకర్రలు వేసుకుని వాటికి బిందెలో పాత్రలో తగిలించుకుని అరుచుకుంటూ ప్రచారానికి దిగేవారు. "ఇత్తడి బిందిలికీ రాగి బిందిలికీ సిలవరి బిందిలికీ మాట్లేస్తాం. మాట్లు.." ఇదే వాళ్ల అరుపు. అందరూ ఒకే గురువు దగ్గర సంగీతం నేర్చినట్టుగా ఒకే రాగంలో ఒకే శృతిలో ఒకే అరుపు అరిచేవారు.

మాటు మనుషులు వచ్చేరని తెలిస్తే ఇకనంతే. మావూరి ఆడంగులికి ప్రాణాలు లేచివచ్చినట్టుండేవి. అప్పట్లో నాదారి సంసారాలు. మాటిమాటికీ ఇంట్లో పాత్రసామాను మార్చడానికి ఆ మాత్రం ఈ మాత్రం వాళ్లకే కష్టం. అందుకే మాటు కార్మికులు రాగానే స్త్రీజనమంతా స్టడీలో పడిపోయేవారు. ఇంటి అటకలమీద మూలనున్న కొట్లలోనూ పాడయ్యాయని పడేసిన బిందెలు గిన్నెలు బయటికి తీసేవారు. అప్పటివరకూ తమ తెలివితేటలతో చింతపండు ముద్ద, గూటిమైనం వగయిరాలతో అంటిపు చేసి వాడుకునే చెంబుల్నీ బకెట్లనీ వీధులోకి తెచ్చేవారు. బొక్కల్లోకి గుడ్డముక్కల్ని దూర్చుకుని పెరట్లో ఉప్పుపత్రీ లేకుండా పడున్న కన్నాల నీళ్లఅండాలూ వాకిట్లో విరగబడేవి.

ఇప్పుడంటే ప్లాస్టిక్కు సామాన్లు ఫెళఫెళలాడుతున్నాయిగానీ అప్పటికాలంలో ప్లాస్టిక్కేంటి? స్టీలంటేనే పెద్దగా ఎవరికీ తెలీదు. ఉంటే బంగారం ఉండాలి. లేదంటే వెండి వస్తువులుండాలి. కాదంటే ఇత్తడి, రాగి, సత్తు సిలవరి సామాన్లే అన్నట్టుండేది స్థితి.

తళతళలాడే రాగి బిందెలతో చెరువుకెల్లి మహిళామలారం నీళ్లు తెస్తుంటే అదో ముచ్చట. ఇత్తడి గిన్నెల్లో కోణాం వంకాయల్ని ముద్దకూర కోసం తల్లులు ఉడికిస్తుంటే ఆ ఘుమఘుమ అదో అద్భుతపాకం. వీధి అరుగుల మీద పడక్కుర్చీల్లో కూర్చుని కంచుగళాసుల్లో మగమహారాజులు కాఫీలు సేవిస్తుంటే చూడ సంబరం. తక్కువలో తక్కువగా ఆడపడుచులు సిలవరి తపేళాలతో పంచాయితీ కొళాయిల ముందు వరసలు కడుతుంటే

9

# ఖండవస్త్ర

"అప్పా. సేన్సు కొట్టీసేవే. ఒకటీ రెండూ గాదే. పదిరోజులే. పులియారాలే పులియారాలు. పెసాదాలే పెసాదాలు. డబ్బులే డబ్బులు. అడుక్కున్నోడికి అడుకున్నంత." విశాపట్నం పాతటౌన్ జగన్నాథస్వామి ఆలయం మెట్ల మీద జీవితం వెళ్లదీస్తున్న ముష్టి బుచ్చీలు గొప్ప ఆత్రుతగా చెప్పేసింది. ఆమె ఇలా అనడం ఉదయం నుంచీ ఇదీ వందోసారో. వెయ్యోసారో.

ఆ మాటలింకా పూర్తి కానేలేదు. అక్కడే మరో మెట్టుమీద బుర్రదువ్వుకుంటూ పేలు నొక్కుకుంటున్న ఇంకో యాచకమ్మ నీలమ్మ అందుకుంది.

"ఏం ముస్టే. ఎదవ ముస్టి. దెష్ట ముండా కొడుకులు. గుళ్లోపలకెల్లీసి దేవుడికి డబ్బులేస్సి దొబ్బించీసుకుంతారు గానీ బయట్నున్న మనలాటోల్లని సూడ్రే. పూజారిగోరిదయితే బత్తులికి బాగా రుసి. మన్ది సేదు. ఏటి సేత్తాం." చెప్పినమాట పదే పదే చెబుతున్నావెందుకెహే.. అన్నట్టుగా బుచ్చీలుని ఫెళఫెళలాడించేసింది.

"అచ్చెచ్చా. అంతమాటనీక. మనవేటి. రాజు బిడ్డలవేటి. అసలికి హొవులికి పుట్టేవో తెల్దు. హొవులో తెచ్చి మన్ని ఈ దేవుడి మెట్లమీద పారీనారు. నీకు కాలొంకర. నాకు కన్నొంకర. ఆకరికి మన పేర్లు హొవులెట్టారోగూడా మనకి తెల్దు." కిచకిచమంది బుచ్చీలు.

అది ఉదయం పన్నెండుగంటలు దాటిన వేళ. జగన్నాథస్వామి రథయాత్ర నిన్నగాక మొన్ననే అయింది. ఆ యాత్ర మీద నాలుగు జల్లులు కురిపించిన మేఘాలు ఆ తర్వాత మరి జాడలేకుండా పోయాయి. అందుకే సూరీడు తీక్షణమైన కిరణాలు జల్లేస్తూ చంపుకు తింటున్నాడు.

అప్పటికే గుడిమెట్ల మీది ముష్టివాళ్లంతా ఎండకి జడిసిపోయి వాళ్లు దేవుళ్లాడే చోట్లకి పోనేపోయారు. బుచ్చీలు, నీలమ్మా ఇద్దరే మిగిలారు. వీళ్ల వయస్సు ఏభైఅయిదో అరవయ్యో ఉండొచ్చు. పుట్టి బుద్ధెరిగినదగ్గర నుంచీ ఆలయం మెట్లమీదే వీరి బతుకు. దేవుడి దగ్గరకొచ్చే భక్తజనాన్ని నోరు నొప్పులు పుట్టేలా అరిచి అరిచి అడుక్కోడమే వీరికి తెలిసిన విద్య. కోవెల కోనేరు పక్కనే చిన్న గుడిసేసుకున్నారు. నాలుగుగ్గింజలు దొరగ్గానే రాళ్లపొయ్యిమీద చెత్తాచేదరాపెట్టి ఉడికించుకోవడం. తినడం. లేపోతే పూజారి రామనరసయ్య ఇచ్చే పాచి ప్రసాదాలు ఆరగించడం. కాకపోతే భక్తులెవరయినా నారాయణసేవచేస్తే ఆ అన్నదానంలోకి చొరబడిపోవడం. ఇదీ వారి నిత్యవిధి.

మిగతారోజుల్లో ఏమో గానీ పండగలొచ్చినా పబ్బాలొచ్చినా గుళ్లో కథాకార్యాలు జరిగినా దేవుడి తిరనాళ్లే అయినా బుచ్చీలుకి భలే సరదా. ఒకటే సంతోషం. జనం విరగబడి వచ్చినప్పుడే కదా! దానాలు ధర్మాలు జోరుగా సాగేది. అప్పుడేను నాలుగు పైసలు చేతుల్లో కనబడేది. ఇదీ దాని సంబరం. ఈ రోజు ఉదయం నుంచీ అసలది ఈ లోకంలోనే లేదు. గుడితలుపులు తీస్తూనే పూజారి నరసయ్యగారు దానికి ఉప్పందిచేశారు.

"బుచ్చీలమ్మోవ్. రేపట్నించీ పదిరోజులు మీరు మహరాణులే అనుకోండి. ధనాల కొండలయిపోతారు. సొమ్ములే సొమ్ములు. లెక్కెట్టుకోగల్రో లేదో. పైగా నీకూ నీలమ్మకి ఎక్కాలయినా రావుస్మీ." ఆలయానికున్న భారీ

10

# సవారీ జడుపు

"అమ్మయ్య గారూ! అందలం వచ్చేసింది. మరికను ఆలస్యం కూడదు. చేసినవి చాలు. మీరు వంటిల్లు వదిలి రద్దురూ." బతిమాలుతున్నట్టుగానే కేకపెట్టింది మందపాటి సత్యవతీదేవి. వాకిట్లోకి పల్లకీ వచ్చిన దగ్గర్నించీ ఈ దేవితల్లి మనసు మనసులో లేదు.

"ఆ వస్తున్నానండీ. మరీ అంత తొందరయితే ఎలాగండీ. నేనేం ఎక్కువగా చెయ్యడం లేదు. నాలుగు పెసర పుణుకులు మరో నాలుగు మినపగారెలు. అంతేను." అంటూనే పెరట్లోని వంటశాలనుంచి ఊడిపడినట్టుగా ఇంట్లోకి వచ్చేసింది గణపతిరాజు అచ్యుతవల్లి. తెచ్చిన ఉపాహారాల వెండికంచాలని విరుగుడుచేవ కర్రతో చేసిన భోజనాల బల్లమీద పెట్టింది. ఈలోగానే పట్టపురాణిలా తయారై బల్ల దగ్గిరిసా చేరుకుంది సత్యవతీదేవి. వస్తూనే,

"ఉదయాన్నే ఎందుకింత శ్రమ తీసుకున్నారమ్మయ్యా. ఇవన్నీ దేనికి. ఏ ఇడ్లీవో ఉప్మావో అయితే సరిపోవును. పైగా తిన్న దగ్గర్నించీ సమస్యే. నూనె వస్తువులు పుచ్చుకున్నాక దాహం కూడాను. ఎంత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kappa+Stambham**

* * *